## :: ధనుర్మాసోత్సవమ్ :: శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ::

**:: రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 31.12.2021 ::**

**:: సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::**

**:: గానం : శ్రీమతి బి. చిన్నమ్మ దేవి బృందం, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ::**

**01.** పల్లవి :

నాయక మణియౌ నంద గోపాలు గృహము ।
పాయక కాపాడువాడ భక్తాగ్రేసర ॥

॥ నాయకమణియౌ ॥

**02.** చరణం :

పచ్చని తోరణముతో పట్టు టెక్కెముతోడ ।
హెచ్చుగ మెరయు ద్వార రక్షకా లెమ్ము ।
ముచ్చటగా నవరత్న ఖచితమై ।
మురుపు గొల్పు తల్పులను తీసి ।
మేమచ్యుతుండైన హరి సేవింపగ ।
ఆదరమ్మున పంపుము వేగమే ॥

॥ నాయకమణియౌ ॥

**03.** చరణం :

నీలమణి కాంతిని పోలెడు తిరుమేను ।
చాలా మాయా గుణుడౌ బాలకృష్ణుడు ।
మేలుగ కుడి ఎడమలు తెలియని కడు ।
బాలికలమైన మాపై కృపతో ।
హోళిని పఱై అను వాద్య మొసగగ ।
పలికి నిన్ననే మాట ఇచ్చెను ॥

॥ నాయకమణియౌ ॥

**04.** చరణం :

ఫలమును కోరక భగవత్ప్రీతికై - ని ।
వృత్తి కర్మమును జేసి నీరజాక్షుని ।
సంశ్లేష ఫలము చాలగ కోరి అనన్య ।
ప్రయోజన శుద్ధి బొంది శేషి నిదుర నుండి ।
లేచుటకునై చేరిపాడి మేలుకొలుప వచ్చితిమి ॥

॥ నాయకమణియౌ ॥

\- - -